విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 08 నవంబరు 2024 8 పేజీలు

ఉపాధి పనిదినాల సంఖ్య పెంచాలి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య పెంచడంతోపాటు

గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ గ్రౌండింగ్ పనులు, అంగన్వాడి కేంద్రాలు తాగు నీరు, మరుగుదొడ్ల వసతులు ఏర్పాటు, క్లోరినేషన్ పనులు, డంపింగ్ యార్డలకు అనువైన ప్రదేశాలు గుర్తింపు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనీఖి, ఆర్వో ప్లాంట్లు పనితిరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండ్ లింక్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంటి నిర్మాణ ▶మిగతా 2లో..

రెవిన్యూ శాఖ ప్రతిష్ట పెంచాలి

- సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యం
- ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ అంశాలకు అత్యధిక ప్రాధాన్యత
- రెవిన్యూ అంశాలపై పూర్తి అవగాహన ఉండాలి
- అవినీతి ఆరోపణలపై తక్షణ చర్యలు
- రెవిన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించి రెవిన్యూ శాఖ ప్రతిష్టతను మరింత పెంచేందుకు ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తో కలిసి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ, ధాన్యం కొనుగోలు, రీసర్వే, ఓటర్లజాబితా సవరణ, గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, నీటి సంఘాల ఎన్ని కలు, కోర్టుకేసులు తదితర అంశాలపై రెవిన్యూ అధికారు లతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల వరదలు,భారీ వర్షాల సమ యంలో సమిష్టి సమన్వ యంతో రెవెన్యూ అధికారులు, సిబ్బంది బాగా పనిచేశారని అభినందించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతు రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగు పర్చుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతా యుతంగా కృషిచేయాలన్నారు. భూ సమస్యలపై అధికంగా వస్తున్న ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎస్ఎల్ఏ పరిధి దాటకుండా వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. ఇప్పటికే ఇందుకోసం నియ మించిన అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ప్రతినెలా ▶మిగతా 2లో..

పారిశుధ్య కార్మికులకు పనిముట్ల కొరత

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో కాకినాడలో మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమావేశం గురువారం జనిపల్లి అప్పన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దెబ్బ అనే చందంగా కాకినాడ స్మార్ట్ సిటీ ఉందన్నారు. పేరుకు మాత్రమేనని, పనుల్లో మాత్రం శూన్యం అని పేర్కొన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా, ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు ఉదయాన్నే ఇంటిలో ఉన్న చెత్తను బయటకు తీసుకెళ్లి పారవేసే పారిశుధ్య కార్మికు లకు పనిముట్లు కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. పనిముట్లు కొనుగోలులో అధికారులు అలసత్వం వహిస్తున్నారని ప్రసాద్ అన్నారు. కార్పొరేషన్‌కు వచ్చే

ఆదాయం అంతా ఏమవుతుందో ప్రశ్నార్థకంగా ఉందని, పారిశుధ్య కార్మికులకు పనిముట్లు పుష్ గాడ్ బండ్లు పూర్తిగా రిపేర్ లోకి వచ్చినా అవి రిపేరు చేయించడం లేదని, డస్ట్ బిన్ డబ్బాలు, చీపుర్లు, పారలు, తట్టలు కార్పొరేషన్‌లో కరువయ్యాయని అన్నారు. పనిముట్లు సక్రమంగా లేని కారణంగా పని కుంటుపడుతున్నదని, కార్పొరేషన్ యూనిఫామ్ మంజూరు చేసి మూడు సంవత్స రాలు అవుతుందని, చిరిగిన దుస్తులే కుట్టుకుని వేసుకుంటు న్నారని తెలిపారు. కాకినాడ స్పెషల్ కార్మికులకు 7 నెలలు బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విజయవాడలో తుఫాను, వరదల కారణంగా శానిటేషన్‌కు పారిశుధ్య కార్మికులను కాకినాడ కార్పొరేషన్ నుండి సుమారు 200 మందిని పంపించారని, వెళ్లిన వారికి ఇప్పటివరకు వారికి కార్పొరేషన్ నుంచి ఇస్తానన్న అదనపు వేతనం మంజూరు చేయలేదని, ప్రభుత్వం ప్రకటించిన రెండు జతల బట్టలు కాకినాడలో ఇప్పటికీ పారిశు ధ్య కార్మికులకు మంజూరు చేయలేదని ప్రసాద్ అన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీను, రాంబాబు, దుర్గ, లక్ష్మి, తదితర సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో క్యాన్సర్ దూరం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ముందుగా జాగ్రత్త పడితే క్యాన్సర్ బారి నుండి రక్షణ పొందవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

కూడలి వద్ద ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్ నుండి ప్రకాశం చౌక మీదుగా తాహశీల్దార్ కార్యాలయం వరకు స్లొగన్స్ తో ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలా ఎక్కువ మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని ముందుగా జాగ్రత్త పడితే వ్యాధి బారి నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. చాలా మంది అవగాహన లోపంవలన వ్యాధి తీవ్రత ఎక్కువ ▶మిగతా 2లో..

జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పుగోదావరి జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50% శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కన్వీనర్, రాష్ట్ర ▶మిగతా 2లో..

ప్రజా ప్రయోజన పనులకు ప్రాధాన్యత

విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : జిల్లా ఖనిజ నిధి ద్వారా తూర్పు గోదావరి జిల్లాలో గతంలో ప్రతిపాదించి ప్రారంభం కాని స్థానంలో కొత్తవి ప్రతిపాదించాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఖనిజ నిధి సమావేశంకు కలెక్టరు ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ పనుల పురోగతి పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదిక అంద జేయాలన్నారు. నూతనంగా చేపట్టే పనుల విషయంలో కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చే విధంగా పనులు ప్రతిపాదిం చాల్సి ఉందన్నారు. పూర్తి చేసిన పనుల ఫోటోలు ప్రారంభం కు ముందు, పనులు జరుగుతున్న ప్రక్రియ, పూర్తి అయిన పనులు వివిధ

దశల్లో ఫోటోలతో కలసి బిల్లుల అంద చేస్తే పోర్టల్ లో అప్లోడ్ చేసి చెల్లింపులు జరుపుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. శ్రీరామచంద్రమూర్తి, జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఈ. బీవీ గిరి, ఎస్ ఇ ఇరిగేషన్ జీ. శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇన్చార్జి ఎస్ ఈ పి. రామకృష్ణా రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దీపం -2 అమలు

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలోని అర్హులందరికీ ఉచిత గ్యాసు సిలిండర్ల సరఫరా దీపం-2 అమలుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్లో దీపం -2 పథకంపై పాత్రికేయుల సమావేశాన్ని జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా నవంబరు 1వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా దీపం -2 పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం క్రింద ప్రతి రైసు కార్డుదారునికి సంవత్సరానికి 3 ఉచిత గ్యాసు సిలిండర్లు పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ పథకానికి లబ్ధిదారులకు ఉండవలసిన అర్హతా ప్రమాణాల్లో తెల్ల రేషన్ కార్డు కలిగి జిల్లాలో వినియోగంలో ఉన్న అన్ని రకాల గ్యాసు కనెక్షన్లు జనరల్, దీపం, ఉజ్వల మరియు ▶మిగతా 2లో..

11న ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నెలలో ఇసుక సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం

పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం భీమవరంలో నవంబర్ 11న జరుగు ధర్నా విజయవంతం చేయాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుల రాంబాబు పేర్కొన్నారు. అరుణోదయ బిల్డింగ్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం గురువారం యూనియన్ అధ్యక్షులు యలమర్తి వీర్రాజు అధ్యక్షతన జరిగింది .

ఈ సందర్భంగా ఆకుల రాంబాబు మాట్లాడుతూ భవన నిర్మాణాలకు ఇసుక కొరత వల్ల గత 4 నెలలుగా భవన నిర్మాణాలు ఆగిపోయాయని, దీంతో పెయింటింగ్ పనులు నిలిచిపోయాయన్నారు. వెంటనే ఇసుక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని , ఇసుకపై ప్రభుత్వ అధికారుల ప్రకటనకు, వాస్తవానికి చాలా వ్యత్యాసం ఉంటున్నదని క్షేత్రస్థాయిలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. యూనియన్ అధ్యక్షులు ఎలమర్తి వీర్రాజు మాట్లాడుతూ పెయింటర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి తాళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఎత్తయిన భవనాల నిర్మాణ పనుల్లో పెయింటింగ్ చేస్తూ ప్రమాదంలో గాయపడ్డ కార్మికులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం లేదని వెంటనే బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వెల్ఫేర్ బోర్డును పనిచేసేటట్టు చూడాలని భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నేరవేర్చుతూ భవన కార్మికులకు భద్రత భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉయ్యూరు సుబ్రమణ్యం, జాయింట్ సెక్రెటరీ ఆరేటి లక్ష్మీనారాయణ , ఎన్.సత్యనారాయణ, నాసా సుబ్బారావు, బి. సుబ్బారావు, ఎస్కే కరీం ,ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ చానల్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కూటమి పార్టీల ఆధ్వర్యంలో గెలుపొందిన జనసేన పార్టీ ఎమ్మెల్యేలపై, ఒక ఎలక్ట్రా నిక్ మీడియా దుష్ప్రచా

రాలు చేస్తున్నదని, అటు వంటి ఎలక్ట్రానిక్ మీడియాను తీవ్రంగా ఖండిస్తున్నా మని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు.

మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో జనసేన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీని కించపరచడం కోసం పార్టీ ఎమ్మెల్యేలపై లేనిపోని అబండాలు వేస్తున్నారని, డబ్బులకు కక్కుర్తి పడుతున్నారని అనడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఒక ఎలక్ట్రానిక్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ బాబురావుకు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి. శ్రీనివాస్, తాడికొండ మురళీకృష్ణ, దుగ్గిన శ్రీను, చోడి పిండి సుబ్రమణ్యం, చెప్పుల మధుబాబు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుకు 9 వరకు గడువు పెంపు

విశాలాంధ్ర - కైకలూరు : ఉమ్మడి పశ్చిమ,తూర్పు గోదావరి జిల్లాలలో జరగనున్న ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ పట్టభద్రులకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓట్లు నమోదు చేసుకోవడానికి గడువును ఈ నెల 9వ తేదీ వరకు పెంచారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పి. త్రినాధరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఇంకా ఎవరైనా దయచేసి ఓటు నమోదు చేసుకోవాల్సిన వారు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఎమ్మెల్సీ ఓట్ల అభ్యంతరాలు ఉంటే ఎంఎల్‌ఏ డాక్టర్ కామినేని శ్రీనివాస్ క్యాంపు కార్యాలయానికి అందించవలసిందిగా కోరారు.

శ్మశాన వాటికకు వెళ్లే దారి ధ్వంసం

విశాలాంధ్ర - కలిదిండి : హిందూ శ్మశాన వాటికకు వెళ్లేదారి ధ్వంసం చేసినట్లు ఎస్సై వి. వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. కలిదిండి పంచాయతీ పరిధిలో పేట కలిదిండి హిందూ శ్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు చేస్తున్నందున వెళ్లే దారిని చేబోయిన కృష్ణ జెసిబితో ధ్వంసం చేసినట్లు దొంతుబోయిన రామారావు స్థానిక పంచాయతీ కార్యాలయంలో తెలియజేశారు. పంచాయతీ సిబ్బంది, విఆర్ఓ వెళ్లి పరిశీలించి హిందూ శ్మశాన వాటిక కు వెళ్లే దారిని పరిశీలించగా ధ్వంసం చేయడం యదార్ధమని తెలిపారన్నారు. రామారావు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

దీపం-2 అమలు

(1వ పేజీ తరువాయి)

సియస్ఆర్ కనెక్షన్లు వినియోగదారులు అందరు దీపం - 2 పథకానికి అర్హులే అన్నారు. గ్యాసు వినియోగ దారులు అందరు తప్పనిసరిగా ఆధారు కార్డు, బియ్యం కార్డు, బ్యాంకు ఎకౌంటు కలిగి ఈకెవైసి తప్పనిసరిగా చేసు కోవాలని తెలిపారు. జిల్లాలోని మొత్తం 5,67, 651 బియ్యం కార్డుదారులకు గాను ఇప్పటి వరకూ 4,52,394 బియ్యం కార్డుదారులను దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాసు సిలిండరు పొందుటకు అర్హులుగా ఎంపిక చేశా మన్నారు. ఈ పథకం పొంద డంలో ఏవైనా సందేహాలు, ఇబ్బందులు లేదా ఫిర్యాదులు ఉన్నచో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కాని, టోల్ ఫ్రీ నెంబర్లు అయిన 1967, 1800 425 1291కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో డియస్ఓ యన్.సరోజ, ఏయస్ఓ యం.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రాయితీ

(1వ పేజీ తరువాయి)

కార్యదర్శి, ఎం. శ్రీరామమూర్తి, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె . పార్థసారధిలు జిల్లా కలెక్టర్ ప్రశాంతిని కలిసి ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ 50% కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల కోరారు. జర్నలిస్టుల వినతిపై స్పందించిన కలెక్టర్ బుధవారం ఇందుకు సంబంధించిన సర్క్యులర్ జారీ చేశారు.

2024-2025 విద్యా సంవత్సరంలో ఈ ఉత్తర్వులు అమలయ్యేలా జిల్లా పాఠశాల విద్యాధికారి, డిప్యూటీ విద్యాధికారులు, ఆఫీసర్, మండల విద్యాధికారు లు తగిన చర్యలు తీసుకోవాలని ఆ సర్క్యులర్‌లో కలెక్టర్ ఆదేశించారు.

క్యాన్సర్ దూరం

(1వ పేజీ తరువాయి)

అయ్యేవరకు తెలుసుకోలేకపోతున్నారని అన్నారు. ముఖ్యంగా పొగాకు నమలడం, పీల్చడం, స్థూలకాయం, ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, ఆల్కహాల్ తీసుకోవడం తదితర అలవాట్లు ఉన్నవారు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు.

గొంతు, నాలుక, నోటి క్యాన్సర్లు పొగాకు నమలటం, పీల్చడం కారణంగా వచ్చే అవకాశం ఉందన్నారు. మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారం వంటి క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలో గ్రహిస్తే వైద్యంపొంది సులభతరంగా వ్యాధి బారి నుండి బయటపడవచ్చు అన్నారు. ర్యాలీలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, ఆర్.బి.ఎస్.కే పిఓ డాక్టర్ సిహెచ్.భావన, డి పి ఎం ఓ ఇంచార్జ్ డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్, డాక్టర్ దుర్గ, యూపీ హెచ్ డాక్టర్ ప్రసాద్, డి హెచ్ ఎం.డి డాక్టర్ వెంకటరత్నం, డి హెచ్ ఈ వి ఎస్ ఆర్ కె కుమారి, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ప్రోగ్రాం అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మదర్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టపెంచాలి

(1వ పేజీ తరువాయి)

తప్పనిసరిగా మండలస్థాయిలో పిడిఎస్ పై మోనటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడమే కాకుండా సదరు సమావేశానికి యండియు ఆపరేటర్లను కూడా పిలవాలన్నారు. ప్రతినెలా 10వ తేదీ లోపు నిత్యావసరవస్తువుల పంపిణీ పూర్తిచేయాలన్నారు ఈ సందర్భంగా భూ రీస్సర్వే హెల్ప్ అసైన్డ్ భూములు, ఎలియేషన్ కేసులు, కోర్టుకేసులు, మ్యూటేషన్స్, ఆర్ఓఆర్ అప్పీలు, రివిజన్ పిటీషన్స్ తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ లోపు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, సర్వే ఏడి ఎస్ హెచ్ యండి అన్సారీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి.శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సంఖ్య పెంచాలి

(1వ పేజీ తరువాయి)

పనులు ప్రారంభించిన ప్రతి గృహం మార్చి నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులు ప్రతివారం స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వెంటనే తాగు నీరు, మరుగుదొడ్ల వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు, డీపీవో వి. రవికుమారు, సీపీవో పి. త్రినాథ్, డీఆర్డీఏ ఇంచార్జి పీడీ కె శ్రీరామణి, మెప్మా పీడీ బి. ప్రియంవద, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార చట్టాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ

అవగాహన కలిగి ఉండాలని ప్రధానంగా రైతులకు ఈ చట్టంపై అవగాహన ఉండాలని వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు నాగకుమార్ తెలిపారు. భోగోలులో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ,గ్రామ రెవెన్యూ అధికారి రంగారావు పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల వివరాలు ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు సంబంధిత శాఖలకు చెందిన అధికారులు వివరాలు ఇవ్వాల్సి ఉందని వీరు వివరించారు. నిరక్షరాస్యులు సైతం సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.లిఖిత పూర్వకంగా రాయకపోయినా మాటల ద్వారా సమాచారం కావాలని కోర వచ్చని అధికారులు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవడం వల్ల ప్రయోజనం ఉందని వివరించారు.

బోల్తా పడిన లారీ

విశాలాంధ్ర-లింగపాలెం: అన్నవనేనివారిగూడెంలో గురువారం తెల్లవారుజామున లారీ బోల్తా పడింది. ఈ సంఘటనపై పలు అనుమానాలు

రేకెత్తుతున్నాయి. అక్రమంగా రేషన్ బియ్యం తీసుకెళ్తున్న లారీ తిరగబడిందని అధికారులు అనుమానిస్తు న్నారు. లారీలో ఉన్న బియ్యాన్ని మరో వాహనంలో తరలించేశారని అధికారులు అనుమానిస్తున్నారు. లారీలో ఉన్నవారికి ఏమైనా ప్రమాదం జరిగిందా? అనే వివరాలు కూడా తెలియనివ్వకుండా గోప్యంగా ఉంచారు. గ్రామాలలో అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా అన్నవనేనివారి గూడెంలోని ఒక మలుపు వద్ద ఈ లారీ తిరగబడింది. లింగ పలేశీఅవపాలెం ఉప తహసిల్దార్ ప్రసాదును ప్రశ్నించగా ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భంగా మండలంలో బయ్యనగూడెం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ప్రజలకు అవగాహన శిబిరాన్ని ఆరోగ్య విస్తీర్ణ అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి వి. సత్యనారాయణ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించకపోతే చాలా ప్రమాదకరం, ప్రాణాంతకం అన్నారు. ఆధునిక జీవన విధానం, ఎన్నో మార్పులు చోటు చేసుకోవడం వలన, జీవనశైలిలో మార్పుల వలన, ఆహారపు అలవాటు వలన, క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అన్నారు. క్యాన్సర్ వ్యాధిని లేటుగా గుర్తిస్తే రోగి ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిపారు. ముందుగానే క్యాన్సర్ పట్ల అవగాహన పెంచుకొని, పరీక్షలు చేయించుకుంటే ప్రారంభ దశలో వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స పొందడం ద్వారా ప్రాణాపాయం తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎం. గీతా రాణి, సూపర్వైజర్స్ ఎస్ కే భాష, కే .మరియమ్మ, ఎం ఎల్ హెచ్ పి ఎం. రవితేజ, హెల్త్ అసిస్టెంట్ కె.మోహన్, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి వుండాలని మండల వ్యవసాయ అధికారిణి బి సుమలత తెలిపారు. టి నరసాపురం రైతు సేవా కేంద్రం2 వద్ద సమాచార హక్కు చట్టంపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఏ శాఖకు సంబంధించిన సమాచారాన్ని అయిన లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసి తపాలా కార్యాలయం ద్వారా పంపాలన్నారు. దరఖాస్తు అందిన వెంటనే కార్యాలయపు అధికారి సమాచారాన్ని నెల లోపు దరఖాస్తుదారుడికి పంపిస్తారని ఆమె తెలిపారు. దరఖాస్తుదారుడు అధికారులు ఇచ్చిన సమాచారానికి సంతృప్తి చెందకపోతే మళ్ళీ సమాచారం పొందవచ్చు నని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది కె.నరేంద్ర పలువురు రైతులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రూ. 20వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -ఏలూరు: పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ల నిర్వహణకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక 13వ డివిజన్ రాజరాజేశ్వరి నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కి స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని టిఫిన్లను అందిస్తున్న అన్న క్యాంటీన్లకు తమ వంతు సహకారంగా ఆర్థిక సాయాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి అందజేసినట్లు వారు తెలిపారు.

పైపులైను లీకేజీకి మరమ్మతు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర- లింగపాలెం: భోగోలుకు వెళ్లే మంచినీటి సరఫరా చేసే పైపులైను లీకై మురికి నీరు సరఫరా అవుతుందని విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై అధికారులు స్పందించారు. లీకైన పైపులైనును మరమ్మతు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి పూర్ణ, మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. వెంటనే చర్యలు తీసుకొని లీకేజీని నివారించారు. లీకేజీని నివారించిన అధికారులను స్థానిక ప్రజలు అభినందించారు.

క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం అని వైద్యాధికారి డాక్టర్ ఆర్ ఫణీంద్ర బాబు తెలిపారు. టి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్స్ (విలేజ్ హెల్త్ క్లినిక్స్) లలో క్యాన్సర్ స్క్రీనింగ్ పై గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణీంద్ర బాబు మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అనే శీర్షికతో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ ఇంటి వద్దనే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులు ఉచితంగా నోటి,రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేయించు కోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎఎన్ ఎమ్ లు, ఆశా వర్కర్లు,పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

హాట్ హాట్‌గా చింతలపూడి నియోజకవర్గ రాజకీయాలు

- జెమిలి ఎన్నికలు వస్తాయని నాయకుల చూపు
- నియోజకవర్గంలోని అన్ని పార్టీలలో వ్యూహాత్మక ఎత్తుగడలు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు హాట్‌హాట్‌గా ఉన్నాయి. ప్రస్తుతానికి ఎటువంటి ఎన్నికల హడావుడి లేకపోయినా నియోజకవర్గంలో ఒక్కసారిగా తలెత్తిన రాజకీయ పరిణామాలు వేడి పుట్టిస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నప్పటికీ వీటి ప్రభావం పరిమితంగానే ఉంటుంది. ఎన్నికల వేడి రాజుకోవటానికి ప్రధాన కారణం జెమిలి ఎన్నికలు వస్తాయని భావించి పార్టీల నాయకులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. దీంతో రాజకీయ వేడి పుట్టింది. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న జనసేన పార్టీ నాయకులు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. చింతలపూడి మార్కెట్ కమిటీ చైర్మన్, జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవులను తమ పార్టీకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ పార్టీ నాయకులు తరుచూ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కార్యచరణ చేపట్టారు. ప్రధానంగా వైసీపీకి,కాంగ్రెసుకు చెందిన పలువురు నాయకులను జనసేనలోకి ఆహ్వానిస్తున్నారు. ఈ పరిణామాలను పరిశీలిస్తే నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించాలనేది వీరి వ్యూహంలో భాగమని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈపార్టీని బలోపేతం చేసేందుకు అగ్రనాయకులు చేసిన వ్యూహం ఫలించి ఇతర పార్టీలకు చెందిన వారు జనసేనలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇదే సమయంలో ఈపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంద కృష్ణ మాదిగ అభ్యంతరాలు వ్యక్తం చేయటంతో జనసేనలోకి చేరేందుకు సుముఖత చూపిన అనేకమంది ఆలోచనలో పడినట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టు సడలకుండా ఉండేందుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్,ఎంపీపుట్టా మహేష్ తమ ప్రయత్నాలు చేస్తున్నా నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీలో రాజకీయాలను శాసించే పలువురు సీనియర్ నాయకులతో పాటు మరికొందరు మౌనంగా ఉండటంపై చర్చనీయాంశంగా ఉంది. రాజకీయాల్లో అనుభవంలేనివారు, ప్రజల్లో సానుకూలత లేని కొద్దిమంది పెత్తనం చెలాయించ టంపై చాపకింద నీరులా ఈ పార్టీ నాయకులలోనే చర్చ కొనసాగుతుంది. ఈ పరిస్థితులు ఎటువంటి పరిణామాలకు దారితీస్తాయోనని పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో జరిగే రాజకీయ పరిణామాలపై అధిష్టానం ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించు కుంటుందని తెలుస్తుంది నియోజక వర్గంలో వైసీపీని పటిష్టం చేసేందుకు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాధ్యతగా ముందుకు అడుగులు వేస్తున్నారు. దీనిలో భాగంగా ఈయన స్వగ్రామమైన యడవల్లిలో నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి పార్టీ పటిష్టతకు అనుసరించే విధానాలపై చర్చించారు. ఇక కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎలిజా పార్టీ పటిష్టానికి తనకున్న అనుభవంతో ఎత్తులు వేస్తున్నారు. ఒక్కసారిగా చింతలపూడి నియోజకవర్గంలో రాజకీయ వేడి పుట్టటానికి కారణాలను పరిశీలిస్తే భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు జరిగినా ఆశ్చర్యపడ వలసింది లేదని పరిశీలకులు అంటున్నారు. జెమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని నియోజకవర్గ నాయకులు భావించి తమ,తమ వ్యూహాలతో కార్యాచరణతో ముందుకు కదులుతున్నారనే చర్చ కొనసాగుతుంది.

మహిళా ఉద్యోగినుల రక్షణకు చర్యలు

విశాలాంధ్ర-నూజివీడు : ఆసుపత్రిల లోని మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులు జరగకుండా వారి రక్షణకు ఆసుపత్రి వర్గాలు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా పోలీసు ఏఆర్ డిఎస్పీ వి.జి. శ్రీహరి చెప్పారు. ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికుల రక్షణ పరిశీలనకై నియమించిన కమిటీ సభ్యులు గురువారం స్థానిక గిఫర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి ఏర్పాటుచేసిన భద్రతా చర్యలపై భద్రతా ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిసి కెమెరాలు, వాటి పర్యవేక్షణ కేంద్రం, మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది విశ్రాంతి ప్రదేశాలు, ఆ ప్రాంతంలో రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీహరి మాట్లాడుతూ కోల్‌కతాలోని ఒక ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై ఇటీవల జరిగిన లైంగిక వేధింపుల సంఘటన నేపథ్యంలో 100 పడకలు పైబడిన ఆసుపత్రులలో మహిళా వైద్యులు, మహిళా సిబ్బందికి భద్రతను మెరుగుపరచ డానికి, సురక్షితమైన పని వాతావరణాన్ని అందించ డానికి అవసరమైన సూచనలు అందించేందుకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. సదరు కమిటీ జిల్లాలోని 100 పడకలు పైబడిన ఆసుపత్రులను పరిశీలించి వాటిలో మహిళా వైద్యులు, మహిళా సిబ్బందికి భద్రతను మెరుగుపరచడానికి, సురక్షిత మైన పని వాతావరణాన్ని అందించడానికి అవసరమైన సూచనలపై నివేదిక అందించడం జరుగుతుం దన్నారు. గిఫర్డ్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి. శ్యాం మోజెస్, అడ్మినిస్ట్రేటర్ పి. ప్రసంగి, డా. ప్రవీణ్ కుమార్ డా. దీప్తి చిన్నం, కమిటీ సభ్యులు చప్పిడి దుర్గాప్రసాద్, డా. పద్మజా రాణి, డా. వి. శారద, డా. షేక్ హఫీజా, రాధాకృష్ణ, శేషుకుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనే గ్రంథాలయ ఉద్యమం సమాంతరంగా సాగిందని, ప్రపంచంలోని మేధావులంతా గ్రంథాలయాల ద్వారా ప్రగతి సాధించారని కలెక్టర్ నాగరాణి అన్నారు. జువ్వలపాలెం రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడే గ్రంథాలయ ఉద్యమ నాయకుడిగా అయ్యంకి వెంకటరమణయ్య కీర్తి గడించారన్నారు. అదే స్ఫూర్తితో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు వెలిసి ప్రజల్లో విజ్ఞాన జ్యోతులను అందించా యన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు పట్టణంలోని గ్రంథాలయంలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, 14న డిఎన్నార్ కళాశాల ప్రారంభిస్తామని, గ్రంథాలయాల పట్ల అవగాహన కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వివిధ పోటీలు, అవగాహన ర్యాలీ, 19న మహిళ సదస్సు, 20న ముగింపు కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కలిగొట్ల గోపలశర్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఉండి : ఈనెల తొమ్మిదో తేదీన ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సాగే ఈ విస్తృత స్థాయి సమావేశంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలు, ఉపాధి అవకాశాలు వంటి వాటిపై చర్చించి తగు నిర్ణయాలు చేసి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు హాజరవుతారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కరపత్రం విడుదల

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : నవంబర్ 23 న జరిగే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయాలని కోరుతూ గురువారం జంగారెడ్డిగూడెం లో కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కూనపాముల విఘ్నేష్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జంగారెడ్డిగూడెం గౌరవ అధ్యక్షులు జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, ఆసమస్యల పరిష్కారం కొరకు 23వ తేదీన జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర నాయకులు కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్మికుల భవిష్యత్తు కొరకు 23 వ తేదీన జంగారెడ్డిగూడెం లో జరిగే విస్తృత సమావేశానికి మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కె. వసంతరావు, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కె. వెంకట్రావు, కార్యదర్శి ఎన్. సుబ్బారావు, ఉపాధ్యక్షుడు డి. నాగరాజు, అయినాల ముత్యాలరావు, పారిశుద్ధ్య విభాగం కార్యదర్శి బొక్క శ్రీను, కొత్తూరి నాగేశ్వరరావు తదితరులున్నారు.

తుందుర్రులో కేన్సర్ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర -భీమవరం: క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని తుందుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి.దయామణి అన్నారు. జాతీయ కేన్సర్ అవగాహన

దినోత్సవం సందర్భంగా గురువారం తుందుర్రులో కేన్సర్ అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దయామణి మాట్లాడుతూ కేన్సర్ ను తొలి దశలోనే గుర్తిస్తే తగిన వైద్యం అందించి కేన్సర్ ను నివారించ వచ్చన్నారు. త్వరలో గ్రామంలో కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి అవసరం అయిన వారికి చికిత్స కూడా అందిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ర్యాలీలో తుందుర్రు ఎంపిటిసి ఆరేటి వాసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కె.కోటలో వ్యకాసం సమావేశం

విశాలాంధ్ర - కామవరపుకోట: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా విస్తృత సమావేశం శుక్రవారం కామవరపుకోట ద్వారకాతిరుమల వెళ్లే రహదారిలో గ్రోమోర్ సెంటర్ పై భాగాన ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి టీవీఎస్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు, కుంచె వసంత రావులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ పేదల సమస్యలపై చర్చించి కార్యచరణ రూపొందించనున్నామన్నారు. సమావేశ ప్రాధాన్యతను గుర్తించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు, ఆయా మండలాల్లోని సంఘ ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో క్యాన్సర్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు నిచ్చారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఆధ్వర్యంలో గురువారం మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించినట్లయితే నయం చేయడానికి వీలుందన్నారు. విజయవాడ ఆస్పత్రి నిపుణుల బృందం వైద్య శిబిరానికి తరలివచ్చిన మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. శిబిరానికి తరలివచ్చిన 100 మంది మహిళలు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారు.

శాస్త్రవేత్తల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: విద్యార్థులు బాల్యం నుంచే శాస్త్రవేత్తల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగా లని అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్బి శంకరరావు

తెలిపారు. టి నరసాపురం విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తలు సర్ సి వి రామన్ , మేడమ్ మేరీ క్యూరీ జయంతి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమాజానికి మేలు చేసే వస్తువులను, విషయాలను కనుగొనేందుకు తమ జీవితాలను ధారపోసిన అద్భుత శాస్త్రవేత్తలు సి వి రామన్, మేడం క్యూరీలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

11న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చింతలపూడి: ఇసుక తవ్వకం ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వద్దని ఇసుకపై అన్ని రకాల పనులు ఎత్తివేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 11వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి అనుబంధం) జిల్లా కార్యదర్శి చేపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం చింతల పూడిలో ఆయన మాట్లాడుతూ ఇసుక తవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం నిలిపివేయాలని ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నడపాలని ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ ఏలూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు, చింతలపూడి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జూపూడి వసంత ఉన్నారు.

అంగన్వాడీల పాత్ర కీలకం

విశాలాంధ్ర-భీమవరం: శిశువుల సంరక్షణలో తల్లిదండ్రులతో పాటు అంగన్వాడిల పాత్ర కీలకమైనదని, భ్రూణ హత్యలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పిల్లలను సంరక్షించి భావితరాలకు అందజేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. శిశు రక్షణ దినోత్సవం సంద ర్భంగా భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విస్సాకోడేరు లోని ఐసిడిఎస్ సెంటర్లో అంగన్వాడి కార్యకర్త లకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి న్యాయ సహాయం కావాల్సిన మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించా లని సూచిం చారు. సిడిపిఓ లక్ష్మీకాంతం మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశు వును, అనాధ పిల్లలను పెంచడం ఇష్టపడక కొంతమంది చెత్తకుండీల దగ్గర, రోడ్డు ప్రక్కన వదిలి వెళ్ళిపోతుంటారని, అలా చేయరాదని, సంబంధిత శిశు సంక్షేమ శాఖ వారిని గానీ, ఐసిడిఎస్ సెంటర్ వారిని గానీ, తహశీల్దార్ వారిని గానీ సంప్రదిస్తే ఉండి పెదపేటలో ఉన్న "శిశు గృహ" సంస్థకు ఆ శిశువు బాధ్యతను అప్పగిస్తారని తెలిపారు. ప్యానెల్ న్యాయవాది పి.అంబేద్కర్, న్యాయవాదులు గూడూరి వెంకటేశ్వరరావు, ఎం.బి.భవాని, డి.రవి కిరణ్, ఐసిడిఎస్ సెంటర్ సూపర్వైజర్ కె.సరళ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - పెనుమంట్ర: ఆలమూరు గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. జ్యోషి లా మాట్లాడుతూ ప్రతి రైతు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని తెలియజేశారు. ధాన్యం కామన్ వెరైటీకి మద్దతు ధర క్వింటాకు రూ. 2300, ఏ గ్రేడు రకానికి క్వింటాకు రూ.2320 గా ప్రభుత్వం నిర్ణయించిందని రైతులకు తెలియజేశారు. మండలంలోని రైతు సేవా కేంద్రంలోని గోనెసంచులు సిద్ధంగా ఉన్నాయని గోనె సంచులు కొరత అనేది లేకుండా చూస్తామని తెలియజేశారు. ఈ

వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం హర్షం

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా 3 శాతం రిజర్వేషన్ పెంచటం సముచిత నిర్ణయమని నూజివీడు నియోజకవర్గం వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఇంచార్జ్ పి. రవీంద్ర అన్నారు. క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపిన ముఖ్యమంత్రి నిర్ణయం ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతాయి అన్నారు .రెక్కలు ముక్కలు చేసుకుని క్రీడామైదానంలో క్రీడాకారులు ఆటలాడితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు రాక కూలి పని చేస్తున్న ప్రతిభ గల క్రీడాకారులెందరో ఉన్నారని ప్రభుత్వ నిర్ణయం వారందరికీ మేలు జరుగుతుందన్నారు .ప్రభుత్వ ఈ నిర్ణయం తక్షణమే అమలు లోకి వచ్చేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయునులు స్వప్న, రాజేశ్వరి పాల్గొన్నారు.

నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించండి

వైద్యాధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం

విశాలాంధ్ర-నూజివీడు: నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ప్రమాద విషయాలలోకి వెళితే నూజివీడు మండలం అన్నవరం నుండి

రెడ్డిగూడెం సమీపంలోని నాగులూరు లో వ్యవసాయ పనులకు 9 మంది కూలీలతో గురువారం ఆటో బయలుదేరింది. సిద్ధార్థ నగర్ గ్రామం రాగానే టైరు పంచరై ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నాగ మల్లేశ్వరి (50) రమణమ్మ (50), రజిని (43), రాజ్యలక్ష్మి (38), శ్రీదేవి (35), వెంకటరత్నమ్మ (60) లు గాయాల పాలయ్యారు. నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. వీరిలో నాగమల్లేశ్వరి, వెంకటరత్నం లను మెరుగైన చికిత్స కోసం విజయవాడకు రిఫర్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే మంత్రి కొలుసు.పార్థ సారథి స్పందించి, బాధితులకు ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.

రహదారులు అధ్వానం

విశాలాంధ్ర - పెనుమంట్ర: వెలగలేరు గ్రామం నుండి కవిటం గ్రామం వెళ్లే ప్రధాన రహదారి అత్యంత అధ్వానంగా మారింది. రాళ్లు తేలి కనీసం వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేకపోవ డంతో ప్రయాణికులు

ఇబ్బంది పడుతున్నారు. తప్పక పడుతూ లేస్తూ తమ ప్రయాణాలను సాగిస్తున్నారు. ఈ దారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో రహదారిపై గోతులకు పూర్తిస్థాయిలో మరమ్మతులు కూడా చేయించలేక పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా ఈ రహదారి పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈడ్చుకుంటూ విద్యుత్ స్తంభాల తరలింపు

విశాలాంధ్ర - పెనుమంట్ర: విద్యుత్ స్తంభాలు ఒక చోట నుండి మరొక చోటకు నిబంధనలకు అనుగుణంగా ట్రక్కులోనే తరలించాలి. రహదారిపై ఇష్టాను సారంగా ఈడ్చుకుంటూ వెళ్ళకూడదు. పెనుమంట్ర మండల విద్యుత్ శాఖ లో అటువంటి నియమ నిబంధనలు ఏమి అమలు కావడం లేదు. ఒక చోట నుండి మరొక చోటకు విద్యుత్ స్తంభాలు ఈడ్చుకుంటూ వెళుతున్నారు. దీంతో విద్యుత్ స్తంభాలు రాపిడికి

దెబ్బతింటున్నాయి. వీటినే గ్రామాల్లో ఏర్పాటు చేయడంతోపాటు కొద్ది రోజుల్లోనే ధ్వంసం అవుతున్నాయి. బ్రాహ్మణ చెరువు పొలమూరు ప్రధాన రహదారిపై విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్లు వెనుక భాగంలో గొలుసులతో కట్టి రహదారి పై ఈడ్చుకుంటూ తరలిస్తున్నారు. అధిక దూరం ఈ విధంగా స్తంభాలను తరలించడంతో వాటి పటిష్టత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్లకు నష్టం వాటిల్లుతుంది. గతంలో ప్రధాన రహదారిపై ప్రయాణికులకు గాయాలు జరిగిన పరిస్థితి మండలంలో ఉంది. అయినప్పటికీ విద్యుత్ శాఖ వారు ఏమాత్రం వారి తీరు మార్చుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డీఎఫ్ఓగా సాయి రాజేష్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా అగ్నిమాపక అధికారి (డిఎఫ్ఓ)గా పి వెంకట సాయి రాజేష్ గురు వారం నగరం లో ఉన్న జిల్లా అగ్ని మాపక కార్యాలయ ంలో బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళ ంకు చెందిన ఆయన 2022బ్యాచ్ గ్రూపు-1 అధికారిగా రాష్ట్ర అగ్నిమాపక శాఖకు ఎంపికయ్యారు. పదవ తరగతి వరకు శ్రీకాకుళంలో, ఇంటర్మీడియట్, బిటెక్ హైదరాబాద్లో చదివానని గ్రూపు-1ఎంపిక అనంతరం సత్తెనపల్లి, విశాఖపట్నంలలో శిక్షణ పొందానని డిఎఫ్ఓ తెలిపారు. ఇదే తన తొలి పోస్టింగ్ అని అన్నారు. జిల్లాలోని ఏడు అగ్నిమాపక కేంద్రాలలోని అధికారులు, సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్వోలను డీఎఫ్ఓ రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

104 ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కొత్తపేట : 14 ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్, ఉద్యోగులు నోడల్ ఆఫీసర్ సుమలతకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు కుటుంబాలను పోషించుకోవడం చాలా కష్టం అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహిస్తే రూ.50వేలఖర్చు సరిపోతుంది. దీనివలన ప్రజల ధనం వృధా కాకుండా చూడాలి. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్స్, డీఈఓలకు జీవో నెంబర్ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరవిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పీఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలి. డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్టో పెట్టాలి. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి. 104 వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ చేయించాలి ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు.

2752 పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు

విశాలాంధ్ర-అనపర్తి : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకుని మండలంలో 2752 మంది పట్టభద్రులు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్నారని తహస్సీలార్ అనిల్ కుమార్ తెలిపారు. ఆన్లైన్ ద్వారా 1406, ఆఫ్లైన్ ద్వారా 1346 వెరశి 2752 మంది పట్టభద్రులు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్నా రని తహస్సీలార్ తెలిపారు.

యోగాతో మానసిక ఒత్తిడికి దూరం

విశాలాంధ్ర-మామిడికుదురు : యోగాను ప్రపంచ దేశాలకి పరిచయం చేసిన ఘనత భారత దేశానిదని యోగా గురువు ఆకుల ఉమామహేశ్వరరావు అలియాస్ ఖేతన్ అన్నారు. మామిడికుదురు కూడలిలో గల ఖేతన్ యోగ సెంటర్ యొక్క ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను విద్యార్థుల నడుమ ఆయన గురువారం నిర్వహించారు. యోగతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకో వచ్చునని, బీపీ, షుగర్, హార్ట్ ప్రాబ్లమ్స్ ఉన్న వారు కూడా యోగాసనాల ద్వారా వాటిని అదుపు చేయవచ్చునని రాజోలు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ఏడిద కవీంద్ర తెలిపారు. కోట బ్రహనందం, మెండా ఆదినారాయణ, నయినాల రఘు రామయ్య, మెండా శ్రీను, నయినాల వాణి రామకృష్ణ, నానాజీ, లీలా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-సీతానగరం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం మండలంలో సింగవరం గ్రామంలో గురువారం చిక్రోతు సీతారత్నంకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. దీనిలో 10 కాసుల బంగారం, మూడు లక్షల నగదు, ఇంటి పొలం దస్తావేజులు మొదలగు సుమారు రూ.10లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. దీనిపై రాజమహేంద్రవరం నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది వివరాలు నమోదు చేశారు.

బహిరంగ చర్చకు సిద్ధమా

ఎమ్మెల్యే నల్లమిల్లి సవాల్

విశాలాంధ్ర - పెదపూడి : పోలవరం ప్రాజెక్టు పై బహిరంగ చర్చకు విజయసాయిరెడ్డి సిద్ధమా అంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సవాల్ విసిరారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమంలో భాగంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజల విజ్ఞాపనలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గదని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారని అయినప్పటికీ విజయసాయిరెడ్డి సమస్య ఏంటో అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి, షర్మిల మధ్య ఫ్యామిలీ వార్ నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నేత ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్టీ విల్సన్, వారధి సమన్వయ కర్త కిలారు దిలీప్ పాల్గొన్నారు.

కస్తూరి కుటుంబానికి న్యాయం చేయాలని

ఏపీ బార్ అసోసియేషన్కు వినతి

విశాలాంధ్ర- కడియం : ఇటీవల కడియం మండలం బుర్రిలంక గ్రామంలో జరిగిన మహిళ అత్యాచారం, హత్య కేసులో నిందితులకు బెయిల్ పెట్టకుండా, కేసు వాదించకుండా సహచర న్యాయవాదులను కోరినట్లు బుర్రిలంక గ్రామానికి చెందిన న్యాయవాది దుందుబోయిన వీర వెంకట సత్యనారాయణ మూర్తి తెలిపారు. అలగే మహిళ కేసు విషయమై ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ పి రమేష్లకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ సామూహిక అత్యాచారం, హత్య చేసి చట్టం నుంచి శిక్ష నుండి తప్పించుకోవడానికి నిందితులు ప్రయత్నిస్తున్నారన్నారు. నిందితులు బెయిల్ కోరుతూ కొంతమంది న్యాయ వాదులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోందని, బెయిల్ పై విడుదల ఐతే సాక్షులను బెదిరించి, ప్రభావితంచేసి, కేసును నీరుగార్చే అవకా శాలు ఉన్నాయన్నారు. అదే జరిగితే మృతురాలు కస్తూరి మరియు ఆమె కుటుంబ సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగినట్లవుతుందన్నారు. పైన పేర్కొన్న అంశాలను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర మరియు రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ న్యాయ వాదుల సంఘం భాధిత కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలవలన్నారు. నిందుతులకు స్థానిక న్యాయ వాదులు బెయిల్ పెట్టకుండా, కేసు వాదించకుండా తీర్మానం చేయాలని కోరారు.

రైతులు పొగాకు ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి సారించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు
- ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ పంటలను ఎంచుకోవాలి
- రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర - సీతానగరం: రైతులు పొగాకు ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి సారించాలని తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు అన్నారు. మండలంలో ఇనుగంటివారిపేట గ్రామం లో గల ద్వారకామాయి కల్యాణ మండపంలో గురువారం మండల వ్యవసాయ అధికారి కె సూర్య రమేష్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహారం భద్రత పథకం కింద పొగాకు రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి సేద్యం పై ఆరు మండలాల రైతులకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, టొబాకో బోర్డు ఆర్ ఎమ్ జి ఎల్ కె ప్రసాద్, ఏరువాక శాస్త్రవేత్త నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వాడకం నానాటికి తగ్గు తుందని దీనివలన రాబోయే రోజుల్లో పొగాకు సాగు చేసినా అమ్ముకునే పరిస్థితి ఉండదన్నారు. కావున మారు తున్న కాలానికి అనుగుణంగా రైతులు పొగాకు పంటకు బదులుగా మొక్కజొన్న, కాయగూరలు, అపరాల పంటల పై దృష్టి సారించాలన్నారు. నానాటికి మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు యంత్రాలు, సేంద్రియ పద్ధతుల, మేలు రకం వంగడాలను వాడుకొని లాభాలను పొందాలని సూచించారు. టొబాకో బోర్డు ఆర్ ఎమ్ ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గణనీయంగా పొగాకు పంట విస్తీర్ణం తగ్గుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో వాతావరణ పరిస్థితుల్లో మార్పు వల్ల గత రెండు సంవత్స రాలుగా పొగాకు మార్కెట్ బాగుంటుంది అని ఇది శాశ్వతం కాదని రైతులు గుర్తించాలి. ఎక్కువ ఖర్చుతో కూడుకున్న పంట పొగాకు అని ఏదైనా నష్టం జరిగితే రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. దీనిపై ఏవిధమైన అనుమానాలు ఉన్న తక్షణమే తనను సంప్రదించవచ్చన్నారు. పొగాకు రైతు అధ్యక్షుడు కాట్రగడ్డ సత్యనారాయణ, చుట్టూరి రంగారావు, కాండ్రు శ్రీనివాసరావు, అక్కిన ఆంజనేయులు, టొబాకో సూపరెంట్ హేమాస్మిత, సత్యం మదన్ మోహన్, ఏ ఓ రాజేశ్వరి, అర్తికల్చర్ స్వర్ణలత, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సీవీ రామన్ జయంతి

విశాలాంధ్ర-గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో భారత భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి విజేత సీవీ రామన్ 136వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వారు నిర్వహించిన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న, భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విజ్ఞాన శాస్త్ర రంగంలో అత్యంత ప్రముఖులలో ఒకరిని గౌరవిస్తూ డాక్టర్ సివి రామన్ జన్మ దినోత్సవం జరుపుకు ంటారు. డాక్టర్ చంద్రశేఖర వేంకట రామన్, భౌతిక శాస్త్రానికి అద్భుతమైన రచనలు చేశారు, తద్వారా అతను సైన్స్లో మొదటి భారతీయ నోబెల్ గ్రహీత గా నిలిచారు. కళాశాల డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డా సుబ్బారావు, వివిధ శాఖల విభాగాధిపతులు, ఫాకల్టీ మెంబెర్స్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్కు ముందస్తు పరీక్షలు అత్యవసరం

విశాలాంధ్ర-కడియం: క్యాన్సర్ వ్యాధిని నివారించడానికి ముందస్తు పరీక్షలు అత్యవసరం అని కడియం పీహెచ్సీ వైద్యాధికారి ఎం మణిజ్యోత్స్న అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కాన్సర్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని, వ్యాధిపై అవగాహన లేక చివరి దశలో గుర్తించడం వలన మరణాల రేటు కూడా పెరుగుతుందని, ముందస్తు పరీక్షలు, స్క్రీనింగ్ నిర్వహించడం ద్వారా వ్యాధి మొదటిదశ లోనే గుర్తించి, చికిత్స పొందుట ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలరన్నారు. హెచ్ పి లు, ఎ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - అనపర్తి : కార్తీక మాసం పురస్కరించుకొని ఓం శక్తి సత్సంగ సభ్యులు, త్రిశక్తి పీఠం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక జిబిఆర్ కళాశాల ఎదురుగా పాత తోటలో తొలిత ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులమతాలకతీతంగా వనసమారాధనకు వేలాదిమంది భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆ ప్రాంతమంతా వన సమారాధనకు విచ్చేసిన భక్తులతో సందడి నెలకొంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారా యణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, మాజీ జెడ్పీటీసీ కర్రి ధర్మారెడ్డి (దొరబాబు), మేడపాటి వెంకట రమణారెడ్డి, త్రిశక్తి పీఠం సభ్యులు, పలువురు ప్రముఖులు, నేతలు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ 3.0లో బాగంగా గురువారం ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నెంబర్ 1 పాఠశాల విద్యార్థులతో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధి కారి డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ వి ప్రసాద్, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ వల్ల ఎవరైనా క్యాన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లయితే, అటువంటి వారిని గుర్తించి, తగిన పరీక్షలు నిర్వహించి, వారిని క్యాన్సర్ బారిన పడకుండా కాపాడదానికి ఒక మంచి అవకాశం అన్నారు. మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. సుబ్రహ్మణ్యం, ఎంఎల్ హెచ్పీ లు, ఆరోగ్య సిబ్బంది , ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్బీఐ ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ , 2002 (ఇకపీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") "ఎక్కడ ఉన్నది ఉన్నట్టు & ఏమున్నటే అది ప్రాతిపదిక"పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: www.bankeauctions.comలో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

ప. నం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1) శ్రీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, తండ్రి సూర్యచంద్రరావు యెర్రంశెట్టి, 2. శ్రీమతి నాగ వరలక్ష్మి కుమారి యర్రంశెట్టి, భర్త యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఇద్దరి నివాసం: ఆర్/ఓ. డి.నం. 1-1, శివాలయం గుడి దగ్గర, ఈదరాడ, తూర్పుగోదావరి జిల్లా, ఎ.పి-533247. **లోన్ నం.AP/RAJ/THRD/A000000096&CO/CPC/CPOF/A000000475**	15.04.2024 & రూ.22,57,910	మొత్తం బకాయి 04-11-2024 నాటికి రూ.25,66,254	16-07-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.27,19,890/- ఇఎండి మొత్తం: రూ.2,71,989/-	30-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 9-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 10-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: ఐటెమ్1: ఈ కింది సరిహద్దుల పరిధిలో 03.01.1974 నాటి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ (4) శాఖ ఉత్తర్వుల ప్రకారం జి.ఓ.పి.టినం.25 మరియు ఎల్.పి.నం.53/74 ప్రకారం తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్-రిజిస్ట్రార్, అమలాపురం మునిసిపాలిటీ, భూపయ్య అగ్రహారం వీధి ప్రాంతానికి చెందినది, అమలాపురం గ్రామం తాలూకా జిరాయితీ మెరక. ఆర్.ఎస్.నం.479/2ఎ పూర్తి విస్తీర్ణంలో ఎసి.2.10 సెంట్ల భూమి. దాని తూర్పు వైపు భూమిలో ఎసి.0.11 3/4 సెంట్లు, దానిలో 'ఎస్.వి.ఎస్ రెసిడెన్సీ' పేరుతో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ యొక్క 569 చదరపు గజాల స్థలం. హద్దులు: తూర్పు: కూచిమనాటి వెంకటరావు స్థలం-80.0 అడుగులు, దక్షిణం: 30.0 అడుగుల వెడల్పు రాజావీధి-64.0 అడుగులు, పశ్చిమం: ఆమోదం పొందిన ప్లాన్ ప్రకారం 34.0 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు-80.0 అడుగులు, ఉత్తరం: నరసింహ దేవర లక్ష్మికి చెందిన స్థలం-64 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులపరిధిలో అన్ని సాధారణ మరియు అనుభవ హక్కులతో 569 చదరపు గజాలు=477.96 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. "బి" షెడ్యూలు ఆస్తి: ఎ షెడ్యూల్ ఆస్తిపై కలిగియున్న 569 చదరపు గజాల స్థలంలో అవిభక్త (అవిభాజ్య మరియు అనిర్దిష్ట) ఉమ్మడి హక్కుతో కూడిన 40 చదరపు గజాలు =33.4 చదరపు మీటర్ల స్థలం, నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ (స్టిల్ట్ + (గ్రౌండ్ + 3 పై అంతస్తులు)లో ని 3వ అంతస్తులో నిర్మాణంలో ఉన్న ఫ్లాట్ నం.301, ప్లింత్ ఏరియా 1015 చదరపు అడుగులు. హద్దులు: తూర్పు: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.302 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లు మరియు ఉమ్మడి కారిడార్.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJTHRDA96 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
2.	1) శ్రీ శ్రీను గురుమళ్ల తండ్రి శ్రీ గురుమళ్ల వెంకటేశ్వరరావు, 2. శ్రీమతి దేవి గురుమళ్ల ఇద్దరి నివాసం: ఆర్/ఓ. డి.నం. 5-192, మారుతినగర్, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా, ఏపి-533238. **లోన్ నం.AP/RAJ/THRD/A000000280&AP/RAJ/THRD/A000000648**	11-03-2024 & రూ. 23,98,027	మొత్తం బకాయి 06-06-2024 నాటికి రూ. 24,90,789	03-06-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.75,49,416/- ఇఎండి మొత్తం: రూ.7,54,941/-	30-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 9-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 10-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: తేదీ:13-12-2017 నాటి రిజిస్టర్ సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం డాక్యుమెంట్ నెం. 2948/2017. ఐటెమ్ నెం. 1: కింది సరిహద్దుల పరిధిలో తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం మండలం, రావుల పాలెం సబ్-రిజిస్ట్రీలో, రావులపాలెం పంచాయతీ ఏరియా, రావులపాలెం గ్రామం, సర్వే నెం. 220/1లోని 166.888 చదరపు గజాల స్థలంలో, దానిలో తూర్పు వైపు స్థలంలో డోర్ నం.5-192 ఆధారంగా ఉన్న 148 చదరపు గజాలతో కూడిన పెంకుటిల్లు. హద్దులు: తూర్పు : కోట సత్యనారాయణకు చెందిన ఇల్లు - 28.04 అడుగులు దక్షిణం : జిల్లా పరిషత్ రోడ్డు - 48.10. అడుగులు పడమర : అంశం నెం. 2 - 28.04 అడుగులు, ఉత్తరం: దొమ్మేటి సూర్య నారాయణకు చెందిన ఇల్లు - 44.10 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దుల్లో అన్ని సాధారణ మరియు ప్రాథమిక హక్కులతో కూడిన 148 చదరపు గజాల పెంకుటిల్లు. ఐటెమ్ నం.2: ఈ కింది సరిహద్దుల పరిధిలో డిట్టో గ్రామం సర్వే నెం. 220/1లోని 166. 888 చదరపు గజాల స్థలంలో పడమర వైపు స్థలంలో 18.888 చదరపు మీటర్ల కలిగియున్న స్థలం. హద్దులు: తూర్పు: ఐటమ్ నెం. 1 - 28.04 అడుగులు, దక్షిణం: జిల్లా పరిషత్ రోడ్ - 06.00 అడుగులు, పడమర: ఉమ్మడి మార్గం-28.04 అడుగులు, ఉత్తరం: దొమ్మేటి సూర్య నారాయణకు చెందిన ఇల్లు - 06.00 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దుల స్థలంలో 18.888 చదరపు గజాలు. గ్రౌండ్, రెండు పై అంతస్తులు మరియు పెంట్ హౌస్ యొక్క ఆస్తి మొత్తంగా. అన్ని సాధారణ మరియు సాధారణ హక్కులు మొదలైనవాటితో పైన పేర్కొన్న రెండు ఐటెమ్‌ల ద్వారా కవర్ చేయబడిన మొత్తం భవనం 166.88 చదరపు గజాలు=139.535 చదరపు మీటర్లు,					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJTHRDA280, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
3	1) శ్రీ సురేష్ కుమార్ పల్లపోతు, తండ్రి వీరయ్య (రుణగ్రహీత) 2. శ్రీమతి శ్రీలక్ష్మి పల్లపోతు భర్త శ్రీ సురేష్‌కుమార్ పల్లపోతు (సహరుణగ్రహీత) ఇద్దరి నివాసం: ఆర్/ఓ. డోర్ నం.4-53, వివి మెరక సఖినేటిపల్లి మండలం, గాంధీనగర్, అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరిజిల్లా, సెబీ అర్బన్, అమలాపురం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-533252 లోన్ నం.AP/RAJ/AMLP/A000000041&AP/RAJ/THRD/A000000663	26-08-2022 & రూ..22,47,638	మొత్తం బకాయి 04-11-2024 నాటికి రూ.28,78,968	12-07-2023 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.26,59,999/- ఇఎండి మొత్తం: రూ. 2,65,999	16-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 29-11-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 30-11-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: తూర్పుగోదావరి జిల్లా, మలికిపురం ఎస్.ఆర్.ఓ పరిధి, మలికిపురం మండలం, లక్కవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ పద్దనున్న ఎస్.ఎస్.నం.117/6లో డోర్ నం.3-197, అసెస్‌మెంట్ నం.571 ఆధారంగా ఉన్న 387.2 చదరపు గజాల భూమిలో నిర్మించిన ఆర్.సి.సి. భవనం మొత్తంగా. హద్దులు: తూర్పు: కె.మోహన్ వెంకటేశ్వరరావు & నాగలక్ష్మికి చెందిన ఆస్తి,పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: యాండ్ర గంగన్నకు చెందిన ఆస్తి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJAMLPA041, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
4	1) శ్రీ విజయకుమార్ సువర్ణ, తండ్రి మరిదయ్య, 2. శ్రీమతి అర్జువేని సుమారియా ఇద్దరి నివాసం: ఆర్/ఓ. డి.నం. 1-759, కొత్తూరుపాడు, అడ్డతీగల, తూర్పుగోదావరి జిల్లా, ఏపి-533428 **లోన్ నం.AP/RAJ/THRD/A000000150**	20-06-2024 & రూ.. 31,15,281	మొత్తం బకాయి 09-09-2024 నాటికి రూ.35,93,685	10-09-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.31,77,000/- ఇఎండి మొత్తం: రూ.3,17,700	30-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 9-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 10-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: భాగం-1: ఆస్తి వివరణ: తూర్పుగోదావరి జిల్లా, ప్రత్తిపాడు సబ్-డివిజన్, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతీ, ఏలేశ్వరం, డోర్ నెం. 13-1-47, సర్వే నెం. 345లో, 235.08 చదరపు గజాల స్థలంలో నిర్మించిన అపార్ట్‌మెంట్. అందులో 2వ అంతస్తులో, ఫ్లాట్ బేరింగ్ నం. బి.2 కింది సరిహద్దుల్లో ఉంది: ఐటెమ్ నెం.1- 235.08 చదరపు గజాల స్థలం సరిహద్దులు- తూర్పు: కొంతవరకు విక్రేత ఆస్తి మరియు కొంత మేరకు ఐటెమ్-2లో దారి-45.6 అడుగులు లేదా 13.86 మీటర్లు, పశ్చిమం: కోమలి సుబ్బారావుకు చెందిన ఇల్లు- 45.6 అడుగులు లేదా 13.86 మీటర్లు, ఉత్తరం: ఉమ్మడి మార్గం-46.6 అడుగులు లేదా 14.20 మీటర్లు, దక్షిణం : బొండా సత్యనారాయణఇల్లు- 6 అడుగులు. లేదా 14.20 మీటర్లు. ఐటెమ్ నం.1లో 235.08 చదరపు గజాలలో 30 చదరపు గజాల కలిగియున్న అనిర్దిష్ట ఉమ్మడి హక్కు గల స్థలం ఐటెమ్ నం.2 ఫ్లాట్ నం. బి.2 యొక్క సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దులలో ఎజి+3 పై అంతస్తులలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. ఇందులో 2వ అంతస్తులో ఉమ్మడి ప్రదేశాలతో సహా 1059 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియాతో తూర్పుముఖంతో ఉన్న 2 పడకగదుల ఫ్లాట్ నం.బి.2. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: స్టెయిర్‌కేస్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.బి.1					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJTHRDA150, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
5	1. శ్రీ అద్దాల శ్రీధర్‌నాయుడు, 2. శ్రీ అద్దాల నాగ యతి రాజావల్లి ఇద్దరి నివాసం: ఆర్/ఓ. డి.నం. 3-89, పోస్టాఫీసు దగ్గర, మోరి, సఖినేటిపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా, సెమీ అర్బన్, అమలాపురం, ఏపి-5332450 **లోన్ నం.AP/RAJ/THRD/A000000461**	24.11.2022 & రూ.33,88,250	మొత్తం బకాయి 04-11-2024 నాటికి రూ.28,97,861	15-05-2023 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.52,45,216/-/- ఇఎండి మొత్తం: రూ.5,24,521/-	30-11-2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 9-12-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 10-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: తూర్పుగోదావరి జిల్లా,మలికిపురం ఎస్.ఆర్.ఓ పరిధిలు, మోరి వద్ద ఉన్న ఆర్.ఎస్.నం. 181-3 లో డోర్ నం.3-36 ఆధారంగా ఉన్న 290.4 చదరపు గజాల భూమిలో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్.సి.సి. భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఎ.బాబ్జీకి చెందిన భూమి, దక్షిణం: ఎ.నరేష్ భూమి, ఉత్తరం: ఎ.సోమన్న భూమి.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPRAJTHRDA461, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు: 1. ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్టు & ఏదైతే ఉందో అది & రికోర్స్ జెనిస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3.సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించవలసి కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఏటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్‌క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలని, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తుల మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ M/sC1 IndiaPrivate Limited, వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నం. 7291981124, 25 26), సహాయ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇ-మెయిల్: andhra@c1india.com ను సంప్రదించవచ్చును. 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.com లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడి,పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్ స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రిఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి) డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్/నెఫ్ట్/ఆర్‌టిజిఎస్ ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట 09-12-2024 వరకు లేదా అంతకు ముందుగా చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం టీడీఎస్ డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం (https://www.bankeauctions.com లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హెచ్‌హెచ్ఎఫ్ రీజినల్ ఆఫీస్, డోర్ నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ మెయిన్‌రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు 29-ఆగస్టు-2022 సాయంత్రం 05:00 గంటల వరకు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై "పైన పేర్కొన్నట్టుగా ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలో ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను.10. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సె బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ M/SC1India Pvt Ltd కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండి చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. 11. అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేసే ప్రతిసారి ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12.ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్, డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా. విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-520008 మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14.విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్‌టిజిఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండితో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది.16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. 17.విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికేట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండి సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1% టీడీఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఆపై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా ఆథరైజ్డ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తదుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ ఎం.రామకృష్ణమూర్తి (సీపీఎల్), మొబైల్ నం: 9515154512 సంప్రదించవచ్చును. 25. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 07-11-2024

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ వేయడాన్ని బిడ్డర్లు వారి సొంత శ్రద్ధతో నివారించుకోవాలి. బిడ్డర్‌కు సంబంధించి ఏదైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వంటివి ఉన్నట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఇంకా ఏమైనా చేసుకోవాలని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

రక్త దాత పోలీసు నాగేశ్వరరావు

విశాలాంధ్ర - అమలాపురం : ఈయన పేరు నాగేశ్వరరావు పోలీసు డిపార్ట్మెంట్‌లో పనిచేస్తూ అందరి మనిషిలా ఉంటారు. ఎవరికైనా ఆపద వస్తే ఆయనే ముందు ఉంటాడు. ఇప్పటి దాక 12 సార్లు రక్తదానం చేశారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి ఆజాద్ ఫౌండేషన్‌కి ఫోన్ చేసి రక్త సహాయం చేసి మూడు నెలలు అయ్యింది. నేను రక్తం ఇస్తాను. అని ఫోన్ చేసి రక్తం ఇస్తారు. 13వ సారి రక్తదానం చేస్తున్నారు. అందరూ మన నాగేశ్వరరావుని ఆదర్శంగా తీసుకుని రక్తదానం పై అవగాహన పెంచుకుని ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదానం చేస్తే చాలా వరకు రక్తం కొరత తగ్గుతుంది. నాగేశ్వరరావుకి ఆజాద్ ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలి

విశాలాంధ్ర - అమలాపురం : ఇటీవల రాష్ట్రంలో పిల్లలు మహిళలపై అఘాయిత్యాలు ఘోరంగా జరుగుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాల్సిన బాధ్యత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, రాష్ట్రంపై ఉన్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరుగుతున్న అగత్యాలపై ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి దోషులకు కఠినమైన శిక్షలు పడేలాగా చేయాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. గురు వారం పార్టీ కార్యాలయంలో సభ్యులచే సమావేశమైన ఆయన గంజాయి మారక ద్రవ్యాలతో మత్తులో ఉన్నటు వంటి వారు మహిళల, చిన్నారుల పిల్లలపై అఘాయిత్యాలు చేయడం దారుణమని, కాలేజీలు,

స్కూలు, వద్ద పెట్రోలింగ్ పోలీసు వ్యవస్థ నిర్వహిం చాలని, స్కూలు విద్యార్థినిలకు ఉపాధ్యాయులు పోలీసు వ్యవస్థ పై పూర్తి అవగాహన కల్పించి వారిని రక్షించుకునేలాగా అవగాహన సదస్సులు నిర్వహించి, అఘా యిత్యాలకు పాల్పడకుండా ధైర్యాన్ని సమకూర్చే లాగా చైతన్యం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొనుకు వెంకటేశ్వరరావు, పితాని బేబీ రావు, మహిళ విభాగం సభ్యురాలు ఏ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల అభ్యుదయానికి దోహదం

- వైద్యరంగంలో సిమ్యులేషన్ బలోపేతం పై దృష్టి
- జీఎస్ఎల్ కళాశాలలో ప్రారంభమైన జాతీయ సదస్సు

విశాలాంధ్ర - రాజానగరం : వైద్య విద్యార్థుల అభ్యుదయానికి, శిక్షణ పొందేందుకు ఇటువంటి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని జీఎస్ఎల్ విద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, సదస్సు సమన్వయకర్త డాక్టర్ గన్ని సందీప్ అన్నారు. హెల్త్‌కేర్ సిమ్యులేషన్ సొసైటీ(ఎస్.హెచ్.ఎస్)6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలనందు ఎస్.హెచ్.ఎస్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ విద్యసంస్థల అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు అధ్యక్షతన మూడు రోజులు పాటు జరగనున్న జాతీయస్థాయి సిమ్యులేషన్ వర్క్‌షాపు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహించే ఈ సదస్సులు వైద్య విద్యార్థులకు ఆరోగ్య విద్యను, ఆధునిక సిమ్యులేషన్ పద్ధతుల ద్వారా బలోపేతం చేయడంపై దృష్టి సాధించామన్నారు. విద్యా పద్ధతులను మరింత చేరువ చేస్తూ, ప్రతిభావంతులుగా మార్చడం వీటి ముఖ్య ఉద్దేశమన్నారు. మొదటి రోజు వర్క్ షాపుల్లో దేశం నలుమూలల నుంచి 200 మంది ప్రముఖ వైద్యులు విచ్చేసినట్లు చెప్పారు. మిగిలిన రెండు రోజుల కాన్ఫరెన్సులకూ మరో 600 మంది హాజరవుతున్నారన్నారు. దీనిలో భాగంగా ఐదు రకాల సిమ్యులేషన్‌లో గేమిఫికేషన్స్ డాక్టర్ వీఎన్ మహలక్ష్మి, డాక్టర్ దినకర్ పై, మరియు డాక్టర్ ఫ్రాంక్ ఓమానత్ ఈ వర్క్‌షాప్‌ను నడిపించారు. తొలుత సుదీర ప్రాంతాల నుండి విచ్చేసిన అతిథులకు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జీఎస్ఎల్ వైద్య కళాశాల మరియు ఆసుపత్రికి చెందిన వివిధ శాఖల అధిపతులు, వైద్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకి నాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ కేన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా డా అడ్డాల సత్య నారాయణ, డా ప్రశోబ్ కుమార్ కేన్సర్ పై అవగాహన కల్పించారు. డా అడ్డాల మాట్లాడుతూ" సెప్టెంబరు 2014 లో, భారతదేశంలోని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ తొలిసారిగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ప్రారంభించారని, వివిధ రకాల క్యాన్సర్‌ల తీవ్రత, వాటి లక్షణాలు మరియు చికిత్స గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 7వ తేదీన జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించాలని ఒక కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయించారన్నారు. నోటి కేన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజు కూ పెరిగిపోతున్నదని, పొగాకు ఉత్పత్తులైన చుట్ట, బీడీ, సిగరెట్టు, ఖైని వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ప్రతి సంవత్సరం సుమారు 7 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయని అన్నారు. మంచి అలవాట్లతో కూడిన జీవనశైలితో కేన్సర్‌ని జయించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో డా నాగేంద్ర, డా సిరాజ్, డా పద్మావతి, డా చైతన్య, భవాని, ప్రజలు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్.జి.రంగా జయంతి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : ఆచార్య ఎన్.జి. రంగ ప్రసిద్ధుడైన గోగినేని రంగ నాయకులు భారత స్వాతంత్ర సమర యోధుడు, జాతీయ వాది, పార్లమెంటు సభ్యుడు, రైతు నాయకుడు భారత ప్రభుత్వం నుండి పద్మ విభూషణ్ పురస్కారం పొందిన మహనీయుడు అని వ్యవసాయ కళా శాల అసోసియేట్ డీన్ డా. డి.శ్రీనివాస్ అన్నారు. ఆచార్య ఎన్.జి. రంగ 124 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా గురువారం స్థానిక ఆచార్య యన్.జి రంగా వ్యవసాయ కళాశాల నందు నిర్వహించిన జయంతి కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి.శ్రీనివాస్, వారి సిబ్బంది ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతాంగ విధానాలకు మద్దతునిచ్చిన ఆచార్య ఎన్.జి.రంగాను భారత రైతాంగ ఉద్యమపితగా భావిస్తారన్నారు. ఆంగ్లం తెలుగులో అనేక పుస్తకాలను రచించారన్నారు. రైతు ఉద్యమాలలో నేతృత్వం వహించారని తెలిపారు. విద్యార్థులు ఎన్. జి ఆచార్య రంగాను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో కళాశాల భోధన, భోగేకేంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. సి. హెచ్ సునీత, ఓఎస్ఏ డా.ఎస్.వి. భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

కోడి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్ స్వాధీనం

విశాలాంధ్ర-ఏలేశ్వరం : జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న కోడి వ్యర్థాలు కలిగిన వ్యాన్‌ను స్వాధీన పరుచుకున్నట్లు స్థానిక మత్స్య శాఖ అధికారి రాజేంద్ర తెలిపారు. ఈ మేరకు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యర్రవరం జాతీయ రహదారిపై కోడి వ్యర్థాలతో తరలిస్తున్న ఏపీ37టీఈ1010 నంబరు గల వాహనంలో చేపల చెరువులకు కోడి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్‌ని పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ 271, 272, 280 కింద ఎఫ్ ఐఆర్ నంబర్ 151/2024 నమోదు చేశామని అన్నారు. ఎవరైనా చేపల చెరువులకు కోడి వ్యర్థాలను ఆహారంగా వేసినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆత్రేయపురం గ్రామాన్ని దత్తత తీసుకున్న "అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్"

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని ఆత్రేయపురం గ్రామాన్ని అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ దత్తత తీసుకుందని చైర్మన్ భూపతి రాజు పెండేటి అన్నారు. ఇదే గ్రామానికి చెందిన అమెరికాలో ఉంటున్న ప్రవాస ఆంధ్రుడు డాక్టర్ వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వేగేశ్న రామకృష్ణంరాజు సూచన మేరకు వైద్య ఆరోగ్య రంగాలలో అభివృద్ధి చేయటానికి గురువారం దత్తత తీసుకున్నట్లు తెలిపారు. అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిత్తూరుకు చెందిన "డాక్టర్ భూపతి రాజు పెండేటి" అమెరికాలో ఆర్థికంగా ఉన్నత స్థానానికి చేరుకుని తన వంతు ఇక్కడి ప్రజలకు వైద్య ఆరోగ్య పారిశుద్ధ్యం మంచినీటి తదితరవి మెరుగుపరిచేందుకు సాయం అందించాలని మంచి ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని గ్లోబల్ ఫౌండేషన్ సేవలు అందిస్తున్నారు. అలాగే ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి గోడిలంక గ్రామానికి చెందిన లక్ష్మీపతి రాజు కొమరగిరి పట్నంకు చెందిన గోపిరాజు వివరించారు. ఈ ఫౌండేషన్ ఆత్రేయపురం కన్వీనర్‌గా గాదిరాజు ప్రసాదరాజును ఫౌండేషన్ సభ్యులు ప్రతిపాదించారు. కార్యక్రమంలో వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉద్దరాజు విజయలక్ష్మి, మహర్షి విద్యానికేతన్ చైర్మన్ సడింపల్లి వెంకట్రామ రామరాజు, చిలువూరి చిన వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శిశు రక్షణ పై అవగాహన

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు పిఠాపురం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శిశు రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో గర్భిణీలకు, రోగులకు శిశు రక్షణ పై అవగాహన కల్పించి, వాళ్ళకి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలియజేశారు. అక్రమ రవాణా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, వారు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. శిశువులకు తల్లిపాలే శ్రేష్టమని, తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు తాగడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ సభ్యులు కే నూకరాజు, ఏ గీత, వైద్యులు పి పూజిత, ఎస్ సబీనా, ఎస్ ఫణితేజ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వైభవాన్ని ప్రపంచ దేశాలకు చాటాలి

విశాలాంధ్ర - రాజానగరం : తెలుగు వైభవాన్ని భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ అన్నారు.తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్ (కాప్స్) విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం సదస్సుకు గురువారం ముఖ్య అతిథిగా హాజరైన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ తో పాటుగా నన్నయ వర్సిటీ ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ,కాప్స్ అధ్యక్షులు,ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి, కాప్స్ ఉప అధ్యక్షులు ఆచార్య జి.నాగేశ్వర రావు, సదస్సు కన్వీనర్లు ఆచార్య కె.శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి, అటవీ శాఖ విశ్రాంతి అధికారి నళినీ మోహన్ లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా విసి శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ మాట్లాడుతూ దేశంలో భాషాభిమానం ఎక్కువగా ఉన్నవారిలో తమిళనాడు మొదటి స్థానంలో ఉందనీ, తెలుగు వారు అటువంటి భాషాభిమానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. భాషా, సంస్కృతి, కథన శక్తిని అందరూ పెంపొందించుకోవాలని, సుప్తమైన జాతిని జాగృతం చేయడం కోసం గత వైభవ స్మరణం ఎంతో అవసరమనీ చెప్పారు. కందు కూరి, గురజాడ వంటి మహనీయులు మన సంస్కృతిలో భాగమన్నారు.ఇటువంటి మహనీయులను స్మరించుకుంటూ మన సంస్కృతి సాంప్రదాయాలను భవితరాలకు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మధ్యాహ్నం జరిగిన సదస్సులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పరిశోధకులు పరిశోధన పత్రాలను సమర్పించారు. కూచిపూడి డిప్లొమా విద్యార్థుల నృత్య ప్రదర్శన, శ్రీ నటరాజ నిలయ చర్మ చిత్రకళ ప్రదర్శన, తోలుబొమ్మలాట, గణిత అవధానం, అమలాపురం వారిచే బుర్రకథ, హరికథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కన్వీనర్లు ఆచార్య కె.శ్రీ రమేష్ , ఆచార్య డి.జ్యోతిర్మయి, డాక్టర్.ఎన్.సజనారాజ్, కాప్స్ సెక్రటరీ ఓలేటి సత్యనారాయణ ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహనతో క్యాన్సర్‌ను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిని నివారించడం స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌తోనే సాధ్యమని కొత్తపేట డివిజన్ అదనపు డిఎంహెచ్ఓ ఎం సుమలత అన్నారు. మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పీహెచ్‌సీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యలను వైద్యాధికారులు పి భవానీశంకర్, డి సువర్చలాదేవి, ఆర్ మల్లిఖార్జున్, డి సాయి కిషోర్ వివరించారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన చర్యలు, నియంత్రణకు అనుసరించవలసిన నియమాలను వివరిస్తూ వైద్య ఆరోగ్య ఆశ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ కె జ్యోతికుమార్, హెచ్ఈలు బి సూర్యనారాయణ, ఏవివి రాజా అక్కుల, సూపర్‌వైజర్లు ఎం శ్రీనివాసరావు, పి శివప్రసాద్, పి ఉమ, ఆర్ బాలామణి పాల్గొన్నారు.

ప్రయోగాత్మక అవగాహన కోసం బ్లడ్ గ్రూప్ పరీక్షలు

విశాలాంధ్ర - జగ్గంపేట : విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేయించడం జరిగిందని స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి చెన్నారావు తెలిపారు. స్థానిక డిగ్రీ కళాశాలలో గురువారం జువాలజీ లెక్చరర్ శ్రీనివాసు ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులచే బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సీనియర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హెచ్ బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సదరన్ శిబిరం

విశాలాంధ్ర - అమలా పురం : కోనసీమ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యలో దివ్యాంగులకు బిస్కెట్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ. అమలాపురం ఈదర పల్లి వద్ద కమ్యూనిటీ హాలు నందు దివ్యాంగుల సదరన్ సర్టిఫికెట్ మంజూరుకు శిబిరాన్ని ఏర్పాటు చేసి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ దివ్యాంగుల సంక్షేమ సంఘం అమలాపురం గౌరవ అధ్యక్షులు వంటెద్దు వెంకన్న నాయుడు ఆధ్వర్యంలో నాగవరపు పరశురాముడు, సాధనాల విఘ్నేశ్వర, బొంతు శ్రీనివాస్, నెల్లి వెంకట్, సంఘ సభ్యులు బిస్కెట్ ప్యాకెట్స్, వాటర్ బాటిల్ అందించడం జరిగింది.

15న ఏలూరులో కొల్లేరు పరిరక్షణ సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: కొల్లేరు పరిరక్షణ కై నవంబర్ 15వ తేదీన ఏలూరులో సీపీఐ ఆధ్వర్యంలో సదస్సు జరపాలని సీపీఐ జిల్లా సమితి సమావేశం నిర్ణయించినట్లు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం ఏలూరులో జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశ నిర్ణయాలను గురువారం కృష్ణ చైతన్య మీడియాకి వివరించారు. ఈనెల 15వ తేదీ న ఏలూరులో జరుగు కొల్లేరు సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ తో పాటు కొంతమంది పర్యావరణ పరిరక్షణ వేదిక నాయ కులు హాజరవుతున్నారని చైతన్య తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత పేదలకు ఇళ్ల స్థలాలు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పారని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఇళ్ల స్థలాల లబ్దిదారులతో గ్రామీణ ప్రాం తాలు మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు నివాస యోగ్యమైన ప్రాంతాలలో ఇండ్ల స్థలాల కేటాయించాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నవంబర్ 18వ తేదీన గ్రామ వార్డు సచివాలయాలలో లబ్ధిదారులచే దరఖాస్తులు సమర్పించే కార్యక్ర మాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని సమావేశం నిర్ణయించినట్లు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. పోలవరం నియోజవర్గం లోని వేలేరుపాడు, కుక్కు నూరు, బుట్టాయి గూడెం, జీలుగుమిల్లి, పోలవరం, మండలాలలోని పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు గిరిజన ఇతరులకు పట్టాలు ఇవ్వాలని నవంబర్ 11వ తేదీన బుట్టాయిగూడెం ఐటిడిఏ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వాయిదా వేస్తూ సమావేశం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 26న సీపీఐ 100వ పుట్టినరోజు వేడుకలను వాడవాడల ఘనంగా జరపాలని ఈ 100 సంవత్సరాల కాల ంలో సీపీఐలో పనిచేసి అమరులైన పార్టీ నాయ కుల కార్యకర్తల కుటుంబ సభ్యులందరినీ ఆహ్వా నించి పెద్ద ఎత్తున సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరపాలని సమావేశం నిర్ణయించి నట్లు కృష్ణ చైతన్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మికసంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఈనెల 26న చేపట్టనున్న దేశ వ్యాప్త నిరసన సీపీఐ బలపరుస్తూ నిర్ణయం చేసిందన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై

11న కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర - కాకినాడ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 11న సోమవారంఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కార్మికుడు పాల్గొనేలా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నేతలు బాధ్యత తీసుకోవాలి. **డిమాండ్స్ :** బీఓసీ సంక్షేమ బోర్డు వెంటనే అమలు చేయాలి. ఉచిత ఇసుకను ప్రతి ఒక్కరికి చేరేలా ఇసుక అందుబాటులోకి తీసుకురావాలి. 2018 2019 సంవత్సరాలలో సాంక్షన్ అయిన క్లెయిమ్స్ తక్షణమే రిలీజ్ చేయాలి. భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ 20 లక్షలకు పెంచాలి. భవననిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి.

దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం 2 పథకంపై వినియోగదారులకు ఏవైనా అనుమానాలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకొనవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆమె పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డుతో పాటుగా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగ దారులకు గ్యాస్ భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించిన ఈ పథకం సమర్థవంతంగా కొనసాగేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పొందడంలో వారికున్న సందేహాలను నివృత్తి చేయడానికి ప్రతి దశలో జిల్లా యంత్రాంగం గ్యాస్ ఏజెన్సీలు తగిన సహకారం అందించడంతో పాటు టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేసిందన్నారు. మొదటి సిలిండర్ను అక్టోబర్ 31 నుండి మార్చి 31 లోపు ఎప్పుడైనా బుక్ చేసుకొన వచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఆధార్ రేషన్ కార్డ్ ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందిస్తారని లేదా సచివాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రూపంలో దరఖాస్తు సమర్పిస్తే వారు కూడా ఈ కేవైసీ చేస్తారని ఆమె స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్ చేసిన సందర్భంలోనూ సిలిండర్ డెలివరీ సందర్భంలోనూ, సిలిండర్ సబ్సిడీ సొమ్ములు 48 గంటలలోపు తిరిగి జమ అయ్యే సమయంలోను చరవాణికి సంక్షిప్త సమాచారం ఎస్ఎంఎస్ రూపంలో వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలోని ఉద్యోగులందరూ ప్రజలకు మెరుగైన సర్వీసులను అందించడంలో ముం దుండాలి. అవినీతి ఆరోపణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గట్టిగా హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోకి ప్రవేశించిన వెంటనే రెవెన్యూ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు సెక్షన్లలోని ఫైల్స్ ను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఉద్యోగులపై ప్రశ్నల వర్షం కురిపించారు. రోజుకు ఎన్ని గ్రీవెన్స్ వస్తున్నాయి, వాటికి సరైన సమ యంలో సమాధానాలు ఇస్తున్నారా, వ్యక్తిగత రిజిస్టర్లు ఎందుకు మెయింటైన్ చేయట్లేదు, వివిధ బిల్లుల చెల్లింపులు సకాలంలో చేస్తున్నారా, రికార్డులను పక్కాగా మైంటైన్ చేస్తున్నారా, ఫైల్స్ ను నిర్దీత సమయంలో డిస్పోజ్ చేస్తున్నారా, ప్రజలను ఇబ్బంది పడేలా వ్యవహరిస్తున్నారా, తదితర ప్రశ్నలను సంధించారు. ఫైల్స్ డిస్పోజల్ విషయంలో సమయపాలన పాటించాల్సిందే, ప్రజలను పదేపదే తిప్పుతూ ఇబ్బంది పెట్టడం, తప్పుడు ఆలోచనలతో పక్కన పెట్టడం, కాలయాపన చేయడం ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదన్నారు. తనిఖీ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఇన్చార్జి కలెక్టరేట్ పరిపాలన అధికారి శేఖర్, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, కేడర్ల సిబ్బంది ఉన్నారు.

దీపం-2కు రూ. 3.51 కోట్లు అందజేత

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలోని దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇంతవరకు 42 వేల 320 మంది లబ్దిదారులకు 3. 51 కోట్ల రూపాయలు సబ్సిడీగా అందించామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం దీపం-2 పథకం అమలుపై పాత్రికేయుల సమావేశంలో వివరాలను తెలియజేసారు. జేసీ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ట్రైబల్ ప్యాకేజీ, దీపం -1, జనరల్, సీఎస్.ఆర్., పీ.ఎం. ఉజ్వలలకు చెందిన వారు ఉచిత ఎల్పీజీ సిలెండర్లు పొందేందుకు అర్హులన్నారు. వీరికి ఉచిత గ్యాస్ సిలెండరుకు రైస్(తెల్లరంగు) కార్డు, బ్యాంకు అకౌంట్తో ఆధార్ అనుసంధానం, వినియోగంలో ఉన్న గ్యాస్ కనెక్షన్ ఉండా లన్నారు. జిల్లాలో 6 లక్షల 31 వేల 044 రైస్ కార్డులు ఉన్నాయని, వాటిలో ఎల్పీజీ డేటాతో 4 లక్షల 75 వేల 723 గ్యాస్ కనెక్షన్లు సరిపోలుతున్నా యన్నారు. వీటిలో 4వ తేదీ వరకు 96 వేల 628 మంది ఉచిత గ్యాస్ సిలెం డర్ల కోసం బుకింగ్ చేసుకోగా, 69 వేల 904 మంది లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్ అందించామన్నారు. వీరిలో 42 వేల 320 మంది లబ్దిదారు లకు సబ్సిడీ వారి ఖాతాలో జమ అయ్యిందని, మిగిలిన వారికి రెండురోజుల్లో జమ అవుతుందన్నారు. వినియోగదారులు ఏదైనా సమస్య ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయవచ్చున్నారు జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు...

విశాలాంధ్ర - ఏలూరు : రవాణా కమిషనరు, విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లాలో రహదారి నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు జిల్లాలోని మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని ఏలూరు జిల్లా ఇంచార్జి ఉప రవాణా కమీషనర్ కె.ఎస్.ఎం.వి. కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగముగా జిల్లాలో అక్టోబరు ఒకటవ తేదీనుంచి ఇప్పటివరకు 1614 వాహనాలకు పన్నుల రూపేణా మరియు తదితర కేసులు నమోదు చేసి రూ.92,34,235 లు అపరాధ రుసుముగా విధించామన్నారు. అదేవిధముగా విద్యాసంస్థల బస్సులకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 42 బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశములో భాగముగా ఏలూరు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో 200 హెల్మెట్ కేసులు నమోదు చేసి 2 లక్షల రూపాయలను అపరాధ రుసుముగా విధించామన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లను ధరించాలన్నారు లేనియెడల 1000 రూపాయల జరిమానాతో పాటుగా డ్రైవింగ్ లైసెన్స్ ను మూడు నెలలపాటు సస్పెండ్ చేస్తామన్నారు. పన్ను చెల్లించకుండా తిరుగుతూ పట్టుబడిన రవాణా వాహనాలకు ఇప్పటి వరకు చెల్లించాల్సిన పన్నుతో పాటుగా అదనంగా నూరు శాతం అపరాధ రుసుము విధించి వాహనాలను జప్తు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతిఒక్క వాహన దారులు రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ, రవాణా వాహనాలకు చెల్లించవలసిన పన్నులను మరియు కేసులను తక్షణమే చెల్లించాలన్నారు. ఈ వాహన తనిఖీలు కొనసాగుతాయని కృష్ణారావు తెలియజేసారు.

రాజాం, ఏచ్చెర్ల పట్టభద్రుల అబ్జర్వర్‌గా గుత్తుల సాయి

విశాలాంధ్ర-అమలాపురం : టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గుతుల వెంకట సాయి శ్రీనివాసరావు (సాయి)ను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకాకులం జిల్లా రాజాం, ఎచ్చెర్ల పట్టభద్రుల నియోజకవర్గాల అబ్జ ర్వార్ (పరిశీల కులు)గా నియమించారు. టీడీపీ పార్టీ ముమ్మిడివరం నియో జకవర్గ సీనియర్ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయిని రాజాం, ఏచ్చేర్ల పట్టభద్రుల నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం పట్ల ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, తాడి నరసింహరావు, గోలకోటి దొరబాబు, దాట్ల పృథ్వీ వర్మ, గొల్లపల్లి గోపి, చింత పల్లి రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

యానాం నియోజవర్గంలో రోడ్లకు మహర్దశ

ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మంత్రిగా ఉన్న సమయంలో కేంద్రంకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర - యానాం : కేంద్ర ప్రభుత్వం సిఆర్ఎఫ్ ప్రాజెక్టులో 20 కోట్ల 47లక్షల మంజూరు. కనకలపేట నుండి యానాం టౌన్, కురసాంపేట నుండి సావిత్రినగర్ వరకు నూతనంగా రోడ్డు వేయడంతో పాటు గోపాల్ నగర్ నుండి మూడు తూములు వరకు డ్రైనేజ్ అభివృద్ధి పరుస్తూ రోడ్డు వైడన్ చేయడంకు ప్రతిపాదన చేశారు. పుదుచ్చేరి సీఎం రంగసామి, ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ, ఇతర ఉన్నత అధికారులతో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు భేటీలో పేర్కొన్నారు. పుదుచ్చేరికి ఇచ్చిన బడ్జెట్లో కేంద్రం ఈ ప్రతిపాదనను ప్రేయారిటి ఇవ్వడం జరిగింది. పుదుచ్చేరి ప్రభుత్వం నుండి ఈ ప్రతిపధనను మరో 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి తీసుకువెళ్లనున్నట్లు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు.

అసెంబ్లీలో అనుసరించాల్సిన విధానంపై బీజేపీ వ్యూహం

విశాలాంధ్ర-బిక్కవోలు : ఈనెల 11న మొదలు కానున్న అసెంబ్లీ సమా వేశాల్లో బీజేపీ ఎమ్మె ల్యేలు అనుసరించ వల సిన వ్యూహాలు, చర్చించాల్సిన సమస్యలపై బిజెపి నేతలు సమావేశమయ్యారు. గురు వారం విజయవాడలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసంలో బిజెపి ఎమ్మెల్యేలు, ఉక్కు భారీ పరిశ్రమల శాఖ కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుతో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చర్చించి నట్లు పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

గల్ఫ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-రాజోలు : రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో గురువారం ఉపాధి రీత్యా గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్ సీస్ మేన్ పవర్ కంపెనీ (టామ్ కామ్) ఇంటర్వ్యూలో నిర్వహించారు. ఈ మేళాకు సుమారు మూడువందల నిరుద్యోగులు హాజరు అయ్యారు. గ్రీసు, జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్, దుబాయ్ దేశా లలో హౌస్ కీపింగ్, వెయిటర్స్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, కార్పెంటర్ ఉద్యోగాలకు 20 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారికి ఇంటర్వ్యూలు చేపట్టారు. సెలెక్ట్ అయిన వారికి శిక్షణ ఇచ్చి ఉచితంగా వీసాలు ఇస్తామని టామ్ కోఆర్డినేటర్లు పి విశాల్, భార్గవ్ రామ్ తెలిపారు. సిహెచ్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.